ఆధ్యాత్మిక అమృతవాహిని

# శ్రీ రామకృష్ణ ప్రభ

మే 2014 ₹10



# సుబోధ

**భక్తుడు:** ఒక అబ్బాయి ఆత్మహత్య చేసుకున్నాడని విని భయం వేస్తోంది.

**శ్రీరామకృష్ణులు:** ఆత్మహత్య మహాపాపం. ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి మళ్ళీ మళ్ళీ జన్మలెత్తి ఈ లోకంలో బాధలు అనుభవించాలి. కానీ జ్ఞానోపలబ్ధి అనంతరం కొందరు శరీరాన్ని చాలించుకుంటారు. మట్టి మూసలో బంగారు ప్రతిమ రూపొందాక ఆ మూసను పదిలపరచుకోవచ్చు లేదా విరగగొట్టి పారవెయ్యనూవచ్చు.



సంసారులు ఎంతగానో శోకతాపాలను అనుభవిస్తారు. అయితే వాటినంతా కొద్ది రోజుల్లోనే విస్మరించి మళ్ళీ పాత జీవితాన్నే ప్రారంభిస్తారు. ఒంటెకు ముళ్ళకంపలంటే బహు ప్రీతి. అయితే అది ఎంత ఎక్కువగా ముళ్ళను తింటుందో, అంతగా దాని నోటి నుండి 'గడ గడ' రక్తం కారుతుంది. ఐనప్పటికీ అది ముళ్ళకంపలను తినడం మానుకోదు!

బద్ధజీవుడి లక్షణం మరొకటి ఉంది. అతణ్ణి లౌకిక పరిసరాల నుండి తొలగించి, ఆధ్యాత్మిక వాతావరణంలోకి ప్రవేశపెడితే అతడు క్రమేణా కృశించిపోతాడు. మురుగులో పెరిగే పురుగు అక్కడ నివసించడంలో ఆనందిస్తుంది, పుష్టి నొందుతుంది. ఆ పురుగును అన్నపుకుండలో ఉంచితే అది మరణిస్తుంది.

కామం (కోరిక) కారణంగానే కాంచనం (ధనం) ఆవశ్యకత కలుగుతుంది. అందుచేతనే మరొకరికి బానిస అవడం జరుగుతుంది. తత్ఫలితంగా అతడు తన స్వతంత్రాన్ని కోల్పోతాడు. ఆ తరువాత తన ఇచ్ఛానుసారం ప్రవర్తించలేడు.

జైపూర్‌లోని గోవిందజీ ఆలయ పూజారులు మొదట్లో అవివాహితులుగా ఉండేవారు. ఆ సమయంలో వారు మంచి తేజస్వులై భాసిల్లారు. ఇలా ఉండగా ఒక సందర్భంలో జైపూర్ రాజు వారిని తన వద్దకు రమ్మని కబురు పంపాడు. వారు ఆ కబురు తెచ్చిన వ్యక్తితో 'ఆ రాజునే వచ్చి మమ్మల్ని కలుసుకోమను' అని బదులిచ్చారు. రాజు, మంత్రులతో సంప్రతించి ఆ పూజారులకు వివాహాలు చేయించాడు. ఆనాటి నుండి రాజు ఆ పూజారుల కోసం కబురు పంపవలసిన అగత్యం ఏర్పడలేదు. అప్పటి నుండి గృహ నిర్మాణం, పిల్లల అన్నప్రాసన, అక్షరాభ్యాసం - ఇలా ఏదో ఒక కార్యార్థం కోసం ధనం అవసరమై ఆ పూజారులు రాజభవనానికి సదా రాసాగారు. తమకు తామై రాజు వద్దకు వచ్చి, 'మహారాజా! తమరిని ఆశీర్వదించే నిమిత్తం వచ్చాం. ఆలయంలో పూజించిన పుష్పాలు ఇవిగో, దయతో స్వీకరించండి' అనేవారు.

కాబట్టి, కామ కాంచనాలే జీవుణ్ణి బద్ధుని చేసి, అతడి స్వేచ్ఛను హరించివేస్తాయి. ❖


**శ్రీరామకృష్ణ ప్రభ**
రామకృష్ణ మఠం, దోమల్‌గూడ, హైదరాబాదు-500 029
ఫోన్: 040-27667799, సెల్: 8801849494
E-mail : sriramakrishnaprabha@gmail.com
నిర్వాహక సంపాదకులు: స్వామి జ్ఞానదానంద
సంపాదకులు: స్వామి పరిజ్ఞేయానంద

నాకు (సుధీర్‌చంద్ర) అతి చిన్నతనంలోనే మాతృదేవి సాన్నిధ్య భాగ్యం లభించింది. నా తండ్రి, నాయనమ్మ మొదలైన వారంతా మాతృదేవికి పరిచయస్థులే. జయరామ్‌బాటిలో మాతృదేవి కోసం కట్టిన కొత్త ఇంట్లో మా నాయనమ్మ పనిమనిషిగా ఉండేది. రోజూ ఇల్లు ఊడ్చడం, బట్టలు ఉతకడం వంటి పనులు ఆమె చేసేది. అందువల్ల రోజూ నాయనమ్మతో మాతృదేవి ఇంటికి వెళ్ళే అదృష్టం నాకు కలిగింది. నా పట్ల మాతృదేవి ఎంతో ఆప్యాయంగా ఉండేవారు. రాత్రి గురుదేవులకు నైవేద్యం చేసిన ప్రసాదంలో కొంత స్వయంగా మాతృదేవే విడిగా తీసి, మర్నాడు నాకు ఇచ్చేవారు. ఆ ప్రసాదం కోసమే నేను రోజూ నాయనమ్మతో వెళ్ళేవాణ్ణి.

మా నాన్నకు చదువు లేనందువల్ల వస్తువుల లెక్కకట్టడం సరిగా తెలియదు. దాంతో అనేక సందర్భాలలో ఆయన మోసపోయేవాడు. అందువల్ల మాతృదేవి మా నాయనమ్మతో, "ఇదుగో చూడు! మీ మనవణ్ణి చదివించు. అతడు చదవాలి!" అని చెప్పేవారు. నా తల మీద చేయి వుంచి దీవించారు. చదువు లేని తండ్రికి జన్మించి, జయరామ్‌బాటి కుగ్రామం నుండి కలకత్తా విశ్వవిద్యాలయంలో స్నాతకోత్తర విద్యను అభ్యసించే భాగ్యం నాకు మాతృదేవి దీవెన చలువ వల్ల మాత్రమే కలిగిందని నా దృఢవిశ్వాసం.

మాతృదేవి పాదపద్మాలను పద్మాలతో శ్రీశారదానంద స్వామి అర్చించడము నేను చాలాసార్లు చూశాను. చిన్నవాణ్ణి కదా! అందువల్ల, 'ఈమె ఎవరు? సాధుసన్యాసులు కూడా ఈమెను ఎందుకు పూజిస్తున్నారు?' అనుకొనేవాడిని. అప్పట్లో ఈ విషయాలు గ్రహించేశక్తి నాకు లేదు.

ఆ రోజుల్లో గ్రామంలో పాఠశాలలు లేవు. అందుకని చిన్నపిల్లలకు ఒక ప్రాథమిక పాఠశాలను ప్రారంభించడానికి మాతృదేవి ఏర్పాట్లు చేశారు. ఉపాధ్యాయుల జీతాలకు కూడా ఆమే ఏర్పాట్లు చేశారు.

బందిపోటు దొంగ అయిన అమ్జద్ అప్పుడప్పుడు మాతృదేవిని చూడడానికి వచ్చేవాడు. అతణ్ణి చూస్తేనే మాకెంతో భయం వేసేది. కానీ మాతృదేవి అతణ్ణి ఆప్యాయంగా పలుకరించి, ఇంట్లోకి పిలిచి, తినడానికి ఏదైనా పెట్టేవారు. చాలాసార్లు ఇలా జరగడం నేను చూశాను.

ప్రతి ఏటా జగద్ధాత్రి పూజా సమయంలో మాతృదేవి గ్రామస్థులనందరినీ పిలిచి వారందరికీ కడుపారా భోజనం పెట్టించేవారు. ఆ ఏర్పాట్లను స్వయంగా ఆమే చూసుకొనేవారు. ప్రతి గ్రామస్థుని పట్లా మాతృదేవి కనబరచే ఆప్యాయత వర్ణనాతీతం.

ఏమైనా, ఒక ప్రగాఢ విశ్వాసం మాత్రం నా మనస్సులో చోటుచేసుకొని ఉంది – నేను మాతృదేవిని దర్శించాను. ఆమె పాదపద్మాలను స్పృశించాను. అందువల్ల నాకు ముక్తి తప్పక లభిస్తుంది. దీన్ని ఎవరూ అడ్డుకోలేరు. ❖



ఆధ్యాత్మిక అమృతవాహిని
శ్రీ రామకృష్ణ ప్రభ
సంపుటం: 71 సంచిక: 5 మే 2014



సంకట హటై మిటై సబ పీరా ।
జో సుమిరై హనుమత బలవీరా ॥
జై జై జై హనుమాన గోసాయీ ।
కృపాకరో గురుదేవ కీ నాయీ ॥

బలవంతుడైన హనుమంతుని స్మరించినచో సంకటములన్నియూ తొలగిపోవును. పీడలన్నియూ పారిపోవును. హనుమత్ ప్రభువుకు జేజేలు. గురుదేవునిలాగ నాపై కృపను చూపుము.

– హనుమాన్ చాలీసా

# సూక్తి సౌరభం

తనకు గల్గు పెక్కు తప్పులు నుండగా
ఓగు నేర మెంచు నొరుల గాంచి
చక్కిలంబు గాంచి జంతిక నగినట్లు
విశ్వదాభిరామ వినుర వేమ.

"ఓ వేమా! చక్కిలాన్ని చూసి జంతిక నవ్వినట్లుగా దుష్టుడు తనలో ఉన్న అనేక దోషాలను మరచి, ఇతరులలో ఉన్న చిన్న చిన్న దోషాలను ఎత్తిచూపడం ద్వారా ఆనందాన్ని పొందుతాడు."

ఉపమింప మొదలు తియ్యన
కపటంబెడ నెడను జెఱకు కైవడినే పో
నెపములు వెదకును గడపట
గపటపు దుర్జాతి పొందు గదరా సుమతీ.

"ఓ సుమతీ! చెరుకుగడ మొదట తీయగా ఉంటుంది. కానీ కణుపుల వద్ద చప్పగా ఉంటుంది. అదే విధంగా దుర్మార్గునితో స్నేహం మొదట ఇంపుగా ఉన్నట్లు తోచినా, చివరకు మాత్రం విషాదాన్నిస్తుంది. కాబట్టి దుర్మార్గులతో జాగ్రత్తగా ఉండాలి."

# లోపలి పేజీల్లో...


6 సంపాదకీయం
సీతాన్వేషణ.. భగవదన్వేషణ...

8 గోరుముద్ద
సంఘం శరణం గచ్ఛామి!

9 శిష్యునిగా మారిన గురువు

10 పలికెడిది భాగవతం
...మోహ విచ్ఛేదము సేయుమయ్య!

12 మన సంస్కృతి
హిందూ విద్యావ్యవస్థ

14 ప్రకృతి గుండెకు పల్లేరు గాయం

15 జయ జయ నృసింహ సర్వేశ...

16 పరిప్రశ్న

17 కృష్ణభక్తి సుగంధం

18 హృదయం - మేధస్సు

20 రామకృష్ణ భక్తి సూత్రాలు

21 ధీరవాణి
అభ్యాసాల ఫలితమే 'శీలం'

22 మానవ ప్రయాణంలో మజిలీలు

24 భారమవుతున్న బాల్యం

26 ఛత్రపతిని కదిలించిన చల్లని తల్లి

27 యువవాణి
ఏకాగ్రత అపాయమా?

28 కలల లోకంలో...

30 కలతలు మరచి కలసిన మనసులు

32 ముందుకు సాగిపో!

33 స్వభ్రతే సంసారం

35 జీవన వేదం - స్వామీజీ కథల సారం
బంధముక్తికి యుక్తి!

36 భగవద్గీత - సద్గుణ సుధ
జీవన సాధానికి పునాది

37 వికాస మంత్రాలు
ప్రార్థన ఫలితం

38 బొమ్మల కథ
నందీశ్వరునికి పరమేశ్వరుని వరం



ఈ సంచికలోని రచయిత(త్రు)ల అభిప్రాయాలు వ్యక్తిగతమైనవి. సంపాదకులు గానీ, హైదరాబాద్ రామకృష్ణ మఠం గానీ వాటికి బాధ్యత వహించజాలరు. – సంపాదకులు


## శ్రీరామకృష్ణ ప్రభ చందాదారులకు విన్నపం

*ప్రియ పాఠకులారా!*

- 'శ్రీరామకృష్ణ ప్రభ' పత్రిక కవరు మీద చిరునామాకు పైన మీ చందా నంబరు, కుడి వైపున మీ చందా గడువు ముగిసే నెల ఉంటాయి. మీ చందా గడువు పూర్తయ్యే నెలకు ముందుగానే సొమ్మును చెల్లించి చందాను పునరుద్ధరించుకోండి.
- మీ ఉత్తర ప్రత్యుత్తరాలన్నింటిలో తప్పనిసరిగా చందా నంబరు పేర్కొనాల్సిందిగా మనవి.
- మీ చిరునామా మారిన పక్షంలో 7వ తేదీ లోగా మాకు తెలియపరచినట్లయితే, వచ్చే నెల సంచిక నుండి మీ కొత్త చిరునామాకు పంపబడును.
- ప్రతీ నెల 26 లేదా 27వ తేదీల్లో పత్రిక పోస్ట్ అవుతుంది. మీకు పత్రిక 15వ తేదీ లోపుగా చేరనట్లయితే, వెంటనే మాకు తెలియజేయగలరు.

శ్రీరామకృష్ణ ప్రభ ద్వారా అవిచ్ఛిన్నంగా సేవలు అందించాలన్నదే మా ఆకాంక్ష. అందుకు మీ సహకారం కోరుతూ.... – సర్క్యులేషన్ మేనేజర్


SRI RAMAKRISHNA PRABHA, RAMAKRISHNA MATH
DOMALGUDA, HYDERABAD - 500 029. Andhra Pradesh
Phone No: 040- 27667799, 8801849494 E-mail : sriramakrishnaprabha@gmail.com

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Sri+Ramakrishna+Prabha+May+2014](http://kinige.com/book/Sri+Ramakrishna+Prabha+May+2014)**

* * *